మోసగాడు చంద్రబాబును ఎవరూ నమ్మరు

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: గత టీడీపీ ప్రభుత్వంలో మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన చంద్రబాబు తన మేనిఫెస్టో ద్వారా ఎన్ని హామీలు ఇచ్చిన ఎవరూ నమ్మరని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని అనాకోడేరు గ్రామంలో రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 2014లోఎన్నికల్లో చంద్రబాబు నెరవేరని 600 హామీలను ఇచ్చి ఏ ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు పట్ల రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజకీయాలను భ్రష్టు పట్టించిన చంద్రబాబు దుష్టుడు, దుర్మార్గుడు రాజకీయాల్లోనే ఎవరూ లేరన్నారు. ప్రజల్లో రాజకీయ నాయకులు అంటే అసహ్యం వచ్చే విధంగా చంద్రబాబు వ్యవహరించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నెరవేర్చని హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడంతో 2019లో 23 సీట్లకే పరిమితం చేశారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుమారు 3 వేల 646 కిలో మీటర్లు పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నవరత్నాలు మేనిఫెస్టో తయారు చేసి అధికారం చేపట్టగానే 98.5 శాతం హామీలు అమలు చేయడంతో సీఎం జగన్ పాలన ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇవ్వని హామీలు కూడా అమలు చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. గత నాలుగేళ్లలో నవరత్నాలు ద్వారా ప్రతి కుటుంబానికి రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు లబ్ధి చేకూర్చి కరోనా లాంటి విపత్తులు వచ్చిన ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇటీవల రాజమండ్రిలోజరిగిన మహానాడులో చంద్రబాబు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు మేనిఫెస్టో పేరుతో ఉచిత హామీలు ఇచ్చి మళ్లీ మోసం చేయడానికి వస్తున్నాడని ఆయన పట్ల ప్రజలు అప్రత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు,తహశీల్దార్ వై. రవికుమార్, సర్పంచ్ జుతిగ కనక దుర్గా వర ప్రసాద్, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి రవికుమార్ రాజు, ఎంపీటీసీ సభ్యుడు ఎమ్ వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చెట్టి సత్యనారాయణ, బంగారి, గూడపాటి మిల్టన్, పల్లయ్య, యేసురత్నం, సర్పంచ్‌లు రాట్నాల రామకృష్ణ స్వామి, నాగిడి నారాయణస్వామి, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబు, నామన మహేష్, తిరుమాని ధనంజయరాజు, మద్దాల రమణ, గొట్టుముక్కల పద్మరాజు, చినిమిల్లి నాగన్న తదితరులు పాల్గొన్నారు.



అనాకోడేరులో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

6న అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణ

సాక్షి, భీమవరం: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఈ నెల 6న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు ఏపీ బహుజన జేఏసీ ఫౌండర్ అండ్ కన్వీనర్ తాళ్లూరి మధు చెప్పారు. శుక్రవారం స్థానిక ఏపీ బహుజన జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని అంబేడ్కడ్కర్ సెంటర్‌లో గతంలో 50 ఏళ్ల క్రితం అంబేడ్కర్ సిమెంట్ విగ్రహాన్ని అప్పటి గవర్నర్ చేతులు మీదుగా ఆవిష్కరించారని దాని స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని, కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఎస్పీ యు.రవిప్రకాష్, ఆర్డీవో దాసి రాజు తదితర అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆవిష్కరణ సందర్భంగా కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామం నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. విగ్రహావిష్కరణకార్యక్రమంలో రాజకీయాలు, కుల,మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ బహుజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కోనా జోసఫ్, భీమవరం నియోజకవర్గ కన్వీనర్ ఈది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

ఉండి: భీమవరంలో నూతరంగా ఏర్పాటు చేసిన 10 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణకు ఈ నెల 6న అంబేడ్కర్ వాదులంతా తరలిరావాలని దానం విద్యాసాగర్,బందెల జార్జిరాజు, రంపా వెంకటేశ్వరరావు తదితర కార్యక్రమ మండల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.

పాలకోడేరులో జూనియర్ కళాశాల ప్రారంభం

పాలకోడేరు: బాలికల విద్య కు పూర్తి భరోసా ప్రభుత్వం కల్పించేటందుకే మండలానికో బాలికల జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసారని ప్రధానోపాధ్యాయుడు పి.మహేష్ బాబు అన్నారు. అందులో భాగంగా పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లస్ టు పేరుతో జూనియర్ కాలేజీని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించారని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు పెద్దిశెట్టి లక్ష్మీ తులసీ భవాని, విద్యా కమిటీ చైర్మన్ మస్తాన్ రావు, కో ఆప్టెడ్ సభ్యులు ఆళ్ళ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు పి.మహేష్ బాబు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. మన పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రారంభించిన ఈ కాలేజీ లో బైపీసీ, సీఈసీ గ్రూపులతో బోధన జరుగుతుందని కాలేజీలో బోధనా రంగంలో ఇరవై ఏళ్ల అనుభవమున్న తొమ్మిది మంది లెక్చరర్స్ వచ్చారని ఈ కాలేజీ లో ఇంతవరకూ పదిమంది బాలికలు చేరారని మీ బాలికల బంగారు భవిష్యత్ కోసం బాలికలను ఈ కాలేజీ లో చేర్పించమని ఇంగ్లిష్ లెక్చరర్ వసంత కుమార్ అన్నారు. కార్యక్రమంలో లక్ష్మీపతి, విద్యా కమిటీ సభ్యులు కనకారావు, జ్యోతి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



పాలకోడేరులో జూనియర్ కళాశాల ప్రారంభిస్తున్న దృశ్యం

నూతన పించన్ల పంపిణీ

వీరవాసరం: పేద ప్రజల పురోగతికి నిత్యం కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాయకుదురు సర్పంచ్ గద్దం భారతి తెలిపారు. రాయకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నూతన పింఛన్ల పంపిణీ సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. బడుగు ,బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక వైఎస్సార్ సీపీ మాత్రమే అన్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయన్నారు. గ్రామ వలంటీర్, సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవ భావంతో ముందుకు సాగాలన్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు చర్మ కారులకు నూతనంగా వచ్చిన పింఛన్లను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్, గద్దం భాస్కరరావు, విప్పర్తి రాధాకృష్ణ, బొలిశెట్టి దేవి ప్రసాద్, శ్రవణ్ కుమార్, నారాయణ, మూర్తి, కిషోర్, రుత్తుల నాగేశ్వరరావు, ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.



రాయకుదురులో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అన్ని వర్గాలకు అండగా సీఎం జగన్

పెనుగొండ: రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలుస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా పెనుమంట్ర మండలం జుత్తిగకు చెందిన లంకే పుల్లారావుకు రూ.22 లక్షలతో మంజూరు చేసిన ఫిష్ రవాణా వాహనాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో సీఎం జగన్ అధికారం చేపట్టిన అనంతరం సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. దీంతో పాటు వ్యాపార వర్గాల్లోనూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ(మిస్సీ), ఎంపీపీ కేవీఎస్ నారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరీ సుభాషిణీ, గుంటూరి పెద్దిరాజు, జుత్తిగ సర్పంచ్ తమనంపూడి వీరారెడ్డి, వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు జి సాయి మురళీ రెడ్డి, వ్యవసాయ సేవా మండలి చైర్మన్ కొవ్వూరి చిన్న, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి వేణు, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, బుర్రా రవికుమార్, మేడిచర్ల పండు, పిల్లి నాగన్నలు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి డి అశ్వని, గ్రామ మత్స్య శాఖ ఏఎంఈ సునీతలు పాల్గొన్నారు.



గడపగడపకూ మన ప్రభుత్వం అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

గడపగడపకూ మన ప్రభుత్వం పనులు సత్వరం పూర్తి చేయాలి

గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా సచివాలయాల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు నలిమిల్లి వేణుప్రతాపరెడ్డి, పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, చెవ్వేటి రాజు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం

పెనుగొండ: ఆచంటలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టు నున్నట్లు సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తొలి విడతలో పెదపేటలోని ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, కాపుల పాలెంలో కాపు కల్యాణ మండపానికి రూ.20 లక్షలు, కాపు శెట్టి బలిజ మండపానికి రూ.13 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.12 లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటికి శనివారం శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌లు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నిధులు మంజూరు చేసి, గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోగులకు విసినకర్రలు పంపిణీ

భీమవరం (ప్రకాశంచౌక్): మండు వేసవిలో దాహార్తిని తట్టుకోలేమని, ముఖ్యంగా రోగులు మరి ఇబ్బందులు పడతారని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించిన తాత్కాలిక ఉప సమానం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకారాలు చేయడం ఒక స్ఫూర్తి అని భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటరమణ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో రోగులకు మంచినీటి కూజాలు, పండ్లు, విసినిక ర్రలను పంపిణీ చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల దాహార్తిని తీర్చేందుకు ఇందుకూరి హేమలత ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ సహకారంతో 60 మంచినీటి కూజాలు, పండ్లు, విసినికర్రలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్ రాజు, డాక్టర్ సుబ్బలక్ష్మి, భట్టిప్రోలు శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ నరహరిశెట్టి కృష్ణ, గంటా సుందర కుమార్, పులపర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ కోతలు లేవు

ఉండి: రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రణాళికల వల్ల ప్రస్తుత వేసవి సీజన్‌లో విద్యుత్ కోతలు లేవని కేవలం లోడ్ రిలీఫ్ మాత్రమే ఇస్తున్నట్లు విద్యుృశాఖ భీమవరం డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఫీర్ అహ్మద్‌ఖాన్ పత్రికా ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారంలోని 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ లోడ్‌స్థాయిని మించి విద్యుత్ వినియోగం పెరిగినప్పుడు మాత్రమే తాత్కాలికంగా సుమారు ఒక గంటపాటు లోడ్ రిలీవ్ అది కూడా ఒక్కోసారి ఒక్కో ప్రాంతానికి మాత్రమే రొటేషన్ పద్ధతిలో లోడ్ రిలీప్ ఇస్తున్నామని పేర్కొన్నారు. 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆకివీడు ఏడిఈ కేరాంబాబు లోడు మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రాంతంలో సాంకేతికలోపం తలెత్తి విద్యుత్ సరఫరా నిలిచి ఉండోచ్చేమో? గానీ విద్యుత్ కోతలు మాత్రం లేవని వివరించారు. ప్రభుత్వాదేశాల మేరకు అవసరమైన ప్రతీ ప్రాంతంలోను ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. వినియోగదారులంతా గమనించాలని ఆయన కోరారు.

ఈఓపీఆర్డీకి పదోన్నతి

పాలకోడేరు: పాలకోడేరు మండల విస్తరణాధికారి వి.రెడ్డియ్య శుక్రవారం ఎంపీడీఓ పదోన్నతి పొంది కృష్ణా జిల్లాకు బదిలీపై వెళ్లారు. గతంలో ఆయన భీమవరం పాలకోడేరు వీరవాసరం మండలాల్లో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసే ఈఓపీఆర్డీ (విస్తరణాధికారి)గా పదోన్నతి పొందారు.

ఉపాధి పనులు పెంచాలి

పెనుగొండ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో ఉపాధి పనులు పెంచి వ్యవసాయ కార్మికులకు అండగా నిలవాలని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఉపాధి పనులతో వ్యవసాయ కార్మికులకు ఉపాధి కలగడమే కాకుండా, గ్రామాలను అభివృద్ధి బాటలోనూ నడిపించవచ్చునన్నారు. డ్వామా పీడీ ఎస్టీపీ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి పనులు అన్నీ పారదర్శకంగా నిర్వహించడానికి ప్రభుత్వం దిశా నిర్దేశం చేసిందన్నారు. ఉపాధి పనులతో వాణిజ్య పంటలను, పండ్ల తోటలను అభివృద్ధి పనులు చేసుకోనే విధంగా గ్రామాల్లో ప్రోత్సహించాలన్నారు. మండలంలో రూ.4.50 కోట్లు పనులు నిర్వహించినట్లు వివరించారు. వచ్చే ఏడాది మరిన్ని పనులు చేపట్టేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో డీబీఆర్ కృష్ణంరాజు, ఎస్ఆర్పీ పున్నపు నాయుడు, సాగర్, టీఏ కేవీవీఎస్ఎస్ శంకర్, పీఆర్ ఏఈ ఎన్ ఏడుకొండలు, హౌసింగ్ ఏఈ బి.లక్ష్మణరావులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో భూముల పరిరక్షణ

మొగల్తూరు: భూసర్వే నిమిత్తం ఉపయోగిస్తున్న డ్రోన్‌ల పనితీరును శుక్రవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మండలంలోని కేపీ పాలెం నార్త్‌లో చేపట్టిన భూ సర్వే పనుల కోసం డ్రోన్‌లను వినియోగిస్తున్నారు. భూ సర్వే కోసం ప్రప్రథమంగా డ్రోన్‌లను వినియోగిస్తున్నామని, అందుబాటులోకి వచ్చి న ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుని, నిబంధనలకు అనుగుణంగా సర్వేను పక్కాగా చేపడుతున్నామని తహసీల్దార్ జి.అనితా కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ నరేష్, కేపీ పాలెం నార్త్, సౌత్ సర్పంచ్‌లు కడలి సోంబాబు, అందే వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు డీవీవీ సత్యనారాయణ, అందే ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: సచివాలయ సిబ్బంది వీఆర్వోలు, సర్వేయర్లు సమన్వయంతో పని చేసి సమగ్ర భూసర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ అశోక్‌వర్మ అన్నారు. సమగ్ర భూసర్వేపై శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేయర్లు రైతుల భూముల వద్దకు వెళ్లి వారి డాక్యుమెంట్లు ఆధారంగా సర్వే చేయాలన్నారు. వారి వద్దనుంచి భూ హక్కుదారుని ఫొటో ఆధార్‌కార్డు బ్యాంకు ఖాతా నంబర్ తీసుకోవాలని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. డ్రోన్‌సర్వే నివేదిక వచ్చే లోపుగా రీసర్వే నివేదిక అందజేయాలన్నారు. ప్రతీ రైతు వద్ద నుంచి ప్రస్తుతం ఉన్న సర్వే నంబర్ డాక్యుమెంట్‌లో ఉన్న సర్వే నంబర్ అసలైందో? కాదో? సరిచూసుకోవాలన్నారు. మళ్లీ సాగు మొదలయ్యేలోపుగా సర్వే పూర్తిచేయాలన్నారు. ఈసందర్భంగా పలువురు సర్వేయర్లు వీఆర్వోలు అడిగిన సమస్యల పరిష్కారానికి ఆయన సూచనలు అందజేశారు.

8న చేపలు పట్టేందుకు వేలం

నరసాపురం: జిల్లాలోనే అతిపెద్ద నరసాపురం కుళాయి చెరువులో 20 ఏళ్ల తరువాత చేపలు పడుతున్నారు. కుళాయి చెరువలో చేపలు పట్టుకోవడానికి హక్కులు కల్పించేందుకు ఈ నెల 8 మధ్యాహ్నం 3.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగవేలం నిర్వహిస్తోన్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. రూ 25 వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని కమిషనర్ చెప్పారు.

క్లుప్తంగా

ప్రేమించమంటూ యువతికి వేధింపులు

నరసాపురం: పట్టణంలోని బస్టాండ్‌రోడ్డులో గల ఓ కళాశాలలో జూనియయర్ ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థినిని స్థానిక పొన్నపల్లికి చెందిన కొప్పాడి దుర్గాప్రసాద్ కొంతకాలంలగా వేధిస్తుండడంతో కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై ప్రసాద్ చెప్పారు. దుర్గాప్రసాద్ యువతి వెంటపడుతూ తనను ప్రేమించాలని ఒత్తిడి చేస్తున్నాడు. ఫోన్‌లో మెసేజ్‌లు పెట్టి వేధిస్తున్నాడు. దీంతో యువతి పోలీసులను ఆశ్రయించింది. దుర్గాప్రసాద్‌తో పాటుగా అతనికి సహకరిస్తున్న మరో స్నేహితుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

వ్యక్తిని గాయపర్చిన ఆరుగురిపై కేసు

నరసాపురం: ఓ వ్యక్తిని కొట్టి గాయపరిచిన ఘటనలో ఆరుగురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్టు టౌన్ ఎస్సై ప్రసాద్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరసాపురం మండలం సర్దుకొడప గ్రామానికి చెందిన ఒడుగు నరేంద్ర పట్టణంలోని ఓ బార్ వద్ద ఉండగా, పట్టణానికి చెందిన డి.సాయి మరో 5 గురు అకారణంగా నరేంద్రపై గొడవ పెట్టుకుని దాడిచేసి గాయపరిచారు. దీంతో బాధితుడు నరేంద్ర పోలీసులను ఆశ్రయించాడు.

చెరువుల పరిశీలన

మొగల్తూరు: ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టిన చెరువు అభివృద్ధి పనులను శుక్రవారం అధికారుల బృందం పరిశీలించింది. మండలంలోని పేరుపాలెం నార్త్, రామన్నపాలెం, మొగల్తూరు, ముత్యాలపల్లి, వారతిప్ప గ్రామాల్లో తవ్విన చెరువులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ యు.రవి రాజు, వ్యవసాయ శాఖ ఏడీ ఇ.అనిల్ కుమారి, శాట్ డీఆర్‌పీ మహేష్, ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్, ఏపీఓ వై.శ్రీనివాస్, ఈఓపీఆర్డీ నవీన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

మొగల్తూరు: గ్రామంలోని దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీవీరావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్య వరప్రసాదరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పేరుపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేరుపాలెం గ్రామంలో దళితుల భూములను కొంత మంది ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారని, ఆ భూములను దళితులకు అందించాలన్నారు. అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఇంజేటి కుమార్ స్వామి, నాయకులు దేవ రాజేష్, గూడపాటి బాపనయ్య, గూడపాటి శ్రీకాంత్, పాలపర్తి గణేష్, పిడకాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై ఊరేగింపు

యలమంచిలి: కొంతేరు గ్రామంలోని శ్రీకుంతీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారిని గరుడ వాహనంపై గ్రామంలో ఊరేగించారు. ఆలయ అర్చకులు పూలపల్లి వేణునాథ్ ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో పండితులచే సదస్యం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాత్రి ఖండవల్లికి చెందిన శ్రీ నృత్యప్రియ డ్యాన్స్ అకాడమి నృత్యకారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయించారు. ఆదివారం ఉదయం స్వామివారికి చక్రస్నానం , రాత్రి పుష్పయాగం అనంతరం మహిళ భక్తులకు పసుపు, కుంకుమ, ప్రసాద వితరణ 11న నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి మామిడిశెట్టి వీర వెంకట శ్రీనివాస్ తెలిపారు.

ప్రజారోగ్యంపై అవగాహన పెంచాలి

నరసాపురం: ప్రజారోగ్యం విషయంలో ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన పెంచాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఎస్‌డీజీ ప్రోగ్రామ్‌లో భాగంగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, హెల్త్ అసిస్టెంట్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్‌డీజీ ప్రోగ్రామ్‌లో భాగంగా 5 రకాలైన వైద్య సర్వేలను ఏఎన్ఎంలు చేయాల్సి ఉందన్నారు. ప్రతీరోజూ ఉదయం 8 గంటలు లోపుగా సర్వేలు పూర్తి చేయాలని చెప్పారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని డెంగీ, మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఇంటి ఆవరణల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మోహన, డాక్టర్ సోనీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆకివీడు: మండలంలోని చినకాపవరం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ శుక్రవారం తెలిపారు. వచ్చే వర్షాకాలంలో విద్యుత్ లైన్లకు ఇబ్బంది లేకుండా ట్రీ కటింగ్ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. చినకాపవరం, పెదకాపవరం, గుమ్మలూరు, దండగర్ర ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా మేరీ లైఫ్-మేరీ స్వచ్ఛ షెహర్

భీమవరం(ప్రకాశం చౌక్): క్లీన్ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛభారత్ అర్బన్ 2.0 వారు నిర్వహిస్తున్న మేరీలైఫ్–మేరీస్వచ్ఛషెహర్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై శుక్రవారం భీమవరంలో మున్సిపాలిటి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.శివరామకృష్ణ,అసిస్టెంట్ కమిషనర్ బి.జ్యోతిలక్ష్మీ, మున్సిపల్, వార్డు సచివాలయ ఉద్యోగులు సైకిల్ తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు.



భీమవరంలో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ,ఉద్యోగులు

రేపు లయన్స్ ఆదర్శ నూతన క్లబ్ ప్రమాణ స్వీకారం



లయన్స్ ఆదర్శ నూతన క్లబ్ సభ్యులు

ఆకివీడు: వచ్చే లయన్స్ ఏడాదికి ఆకివీడు లయన్స్ ఆదర్శ నూతన క్లబ్ ఏర్పడింది. క్లబ్ నూతన అధ్యక్షుడుగా మోటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఎస్కే ముక్తుమ్ షరీఫ్, కోశాధికారిగా ఎస్వీజీ అనిల్ కుమార్, కార్యవర్గం ఏర్పడింది. నూతన కార్యవర్గం ఈ నెల 4న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పాస్ట్ ప్రెసిడెంట్ ఎండీ అహ్మద్ శుక్రవారం చెప్పారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వంకా రవీంద్రనాథ్, సీహెచ్. కృష్ణంరాజు, ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని చెప్పారు. మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎంపీ సూర్యనారాయణరాజు, గట్టిం మాణిక్యాలరావు, అతిథులుగా దాట్ల రామారాజు, పల్లి రంగారెడ్డి హాజరవుతారని చెప్పారు.